మన
# ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి: 2 సంచిక: 85 శనివారం , జనవరి 18-2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# పేద విద్యార్థికి ల్యాప్ ట్యాప్ అందజేసిన ఎమ్మెల్యే తనయుడు దొంతి అవియుక్త రెడ్డి

**దొంతి అవియుక్త రెడ్డి సహకారంతో ల్యాప్ ట్యాప్ అందజేత తాడేపల్లిగూడెం నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీలో సివిల్ ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం చదువుతుండగా సన్నీ ఆర్థిక పరిస్థితి బాగా లేనందున చదువుకోవడానికి ఇబ్బందులు పడుతున్న విషయాన్నీ స్థానిక నర్సంపేట శాసనసభ్యులు పేద ప్రజల పెన్నిధి దొంతి మాధవరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించినఎమ్మెల్యే తన కుమారుడు యువ నాయకుడు దొంతి అవియుక్త రెడ్డి సహకారంతో 55990 ల్యాప్ టాప్ అందజేయడం జరిగింది**

మనప్రజాప్రతినిధి//నర్సంపేట: పేద విద్యార్థికి 55990 రూపాయల విలువ గల లాప్ టాప్ బహుకరించిన దొంతి అవియుక్త రెడ్డి చెన్నారావుపేట మండలం బాపునగర్ గ్రామానికి చెందిన మంతెన ప్రభుదాస్ కుమారుడు మంతెన సన్నీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తాడేపల్లిగూడెం నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీలో సివిల్ ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం చదువుతుండగా





సన్నీ ఆర్థిక పరిస్థితి బాగా లేనందున చదువుకోవడానికి ఇబ్బందులు పడుతున్న విషయాన్నీ స్థానిక నర్సంపేట శాసనసభ్యులు పేద ప్రజల పెన్నిధి దొంతి మాధవరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తన కుమారుడు యువ నాయకుడు దొంతి అవియుక్త రెడ్డి సహకారంతో 55990 ల్యాప్ టాప్ అందజేయడం జరిగింది

# వికలాంగుడికి అండగా ఎమ్మెల్యే తనయుడు

- వికలాంగుడికి అండగా నర్సంపేట ఎమ్మెల్యే తనయుడు అవియుక్త రెడ్డి
- వరంగల్ జిల్లా నర్సంపేట గ్రామస్తుడు రాజేందర్ వికలాంగుడైన రాజేందర్
- యూనివర్సిటీ కళాశాలలో పీజీ విద్యాభ్యాసం చేస్తున్నాడు
- ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న రాజేందర్ నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డినీ కలిసి సమస్యలు తెలపడం జరిగింది అది విన్న ఎమ్మెల్యే తనయుడు దొంతి అవియుక్తరెడ్డి నేనున్నానంటూ వికలాంగుడికి అండగా నిలిచాడు



మనప్రజాప్రతినిధి//నర్సంపేట:వికలాంగుడికి అండగా ఎమ్మెల్యే తనయుడు దొంతి అవియుక్త రెడ్డి వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణానికి చెందిన రాజేందర్ వికలాంగుడు యూనివర్సిటీ కళాశాలలో పీజీ విద్యాబ్యాసం చేస్తూ ఆర్థిక ఇబ్బందులు కుటుంబ సమస్యలతో బాధపడుతున్న రాజేందర్ కి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ని కలిసి వివరాలు తెలుపగా హక్కున చేర్చుకొని నేనున్నానని ఎమ్మెల్యే తనయుడు దొంతి అవియుక్త రెడ్డి ఆర్థిక సాయం అందచేశారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అభిమానులు నాయకులు తదితరులు పాల్గొన్నారు ఇంకా మరెన్నో కార్యక్రమాలు చేయాలని ప్రజలు నర్సంపేట ఎమ్మెల్యే తనయుడు అవియుక్తరెడ్డిని అభినందించారు



# జవహర్ నగర్ 28వ డివిజన్లో

## భూగర్భ డ్రైనేజ్ పనులను ప్రారంభం

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్ : మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ సహకారంతో కార్పొరేటర్ కారింగుల నిహారిక గౌడ్ మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగింది సుస్మిత నగర్ బాలకృష్ణ హౌస్ నుండి అయ్యప్ప కాలనీ అయ్యప్ప టెంపుల్ వరకు ఎస్ డి ఎఫ్ ఫండ్ 250 మీటర్స్ 11.లక్షల నిధులతో అ అండర్ గ్రౌండ్ డ్రైనేజి లక్ష్మి నర్సిహ్మ స్వామి కాలనీ కమాన్ నుండి లక్ష్మి నారాయణ హౌజ్ శ్రీశైలం హౌజ్ వరకు అండర్ గ్రౌండ్ ఎస్ డిఎఫ్ ఫండ్ 250. మీటర్స్ 11.లక్షల నిధులతో పనులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, బూడిద వెంకటేష్ డివిజన్ అధ్యక్షులు బూడిద వెంకటేష్, కోట్ల చెన్నారెడ్డి, బాషపల్లి రమేష్ చారీ, మహేందర్ యాదవ్, లక్ష్మి నర్సిహ్మ స్వామి కాలనీ అధ్యక్షులు కేకే. చారీ, అనీల్ ముదిరాజ్, ఎన్.అశోక్ దివాకర్ కిషోర్ లక్ష్మి నారాయణ శ్రీ శైలం వెంకన్న ఎన్.రవి, శ్రీకాంత్ నరేష్ శంకరయ్య ఎం. మంజుల రవి భరత్ రాము విజయ లక్ష్మి ఉమాదేవి నాగేందర్ లక్ష్మి రాములమ్మ తదితరులు పాల్గొన్నారు




# ఫిబ్రవరి నెలాఖరుకు వెలుగుమట్ల

## అర్బన్ పార్క్ అభివృద్ధి పనులు గ్రౌండింగ్అవ్వాలి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్లికుటుంబానికంతటికి ఆహ్లాదం కల్గించాలిలిపర్యావరణ హిత పార్క్ గా రూపకల్పనవెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి పై అధికారులతో కలిసి సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి పనులు ఫిబ్రవరి నెలాఖరుకు గ్రౌండింగ్ అయ్యేలా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం అటవీ శాఖ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి పనుల కార్యాచరణ పై అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వైరా హైవే రోడ్ నుండి వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత భూ యజమానులతో సంధి చర్చలు జరిపి భూ సేకరణ పూర్తి చేయాలన్నారు. రోడ్డు నిర్మాణంతో భూ ధరలు పెరిగి, యజమానులు లాభపడతారన్నారు. అర్బన్ పార్క్ వెనుక భాగం ఫెన్సింగ్ చేపట్టాలన్నారు. సరిహద్దు వివాదాల వద్ద జాయింట్ సర్వే చేపట్టే, సమస్యలు పరిష్కరించాలన్నారు.హైవే రోడ్ పై అర్బన్ పార్క్ వెళ్లే చోట మంచి ఆకర్షణీయమైన ఆర్చ్ ఏర్పాటుచేసి, బస్ స్టాండ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. అర్బన్ పార్క్ కు మినీ బస్ లు నడిపేలా కార్యాచరణ చేయాలన్నారు.అర్బన్ పార్క్ వద్ద పార్కింగ్ కు ఏర్పాట్లు చేయాలన్నారు. బయటి తినుబండారాలకు అనుమతి ఇవ్వవద్దని, పార్క్ లోపలి క్యాంటీన్ పదార్థాలను మాత్రమే అనుమతించాలని అన్నారు. క్యాంటీన్ ను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలని, బయో వస్తువులు మాత్రమే వాడేలా చూడాలన్నారు. వాటర్ పాయింట్స్, డస్ట్ బిన్ లు అవసరం మేరకు ఏర్పాటు చేయాలన్నారు. నామ సూచికలు ఆకర్షణీయంగా ప్రదర్శించాలన్నారు. వాకింగ్ ట్రాక్ అధునికీకరించి, వాకింగ్ క్లబ్ లతో మాట్లాడి, వాకింగ్ ట్రాక్ సద్వినియోగం చేసుకునేలా, వాకర్స్ ప్రకృతితో మమేకమై మరింత ప్రయోజనం పొందేలా చూడాలన్నారు. పిల్లలకు ప్లే జోన్, యువతకు అడ్వాంచర్ పార్క్, యోగా, వాకింగ్ ట్రాక్ ఇలా అన్ని వయసుల వారు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పార్క్ చుట్టూ పెట్రోలింగ్ చేపట్టాలని, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ అన్నారు.ఈ సమీక్ష లో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఎఫ్డివో మంజుల, జిల్లా పర్యాటక అధికారి సుమన్ చక్రవర్తి, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, ఇరిగేషన్ ఇఇ రామకృష్ణ, డిఇ రాంప్రసాద్, ఎఫ్ఆర్వో నాగేశ్వరరావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ రవికుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ మోడల్ హౌస్ స్థలాన్ని పరిశీలించిన హౌసింగ్ అధికారి

మన ప్రజా ప్రతినిధి // నాగల్ గిద్ద మండల్ :సంగారెడ్డి జిల్లా నగల్ గిద్ద మండల కేంద్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహానికి సంబంధించిన స్థలాన్ని సంగారెడ్డి జిల్లా హౌసింగ్ అధికారి చలపతిరావు శుక్రవారం నగల్ గిద్ద లో ఉన్న స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంద్రమ్మ గృహానికి సరైన స్థలం పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ స్పెషల్ ఏ ఈ సతీషన్ మాధవ రెడ్డి, సత్యనారాయణగౌడ్, నగల్ గిద్ద స్పెషల్ ఆఫీసర్ బలరాం, ఎంపీడీవో మహేశ్వర రావు పంచాయతీ కార్యదర్శి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు భరోసా సర్వే

## పరిశీలించిన ఆర్డీవో

మన ప్రజా ప్రతినిధి //నాగల్ గిద్ద మండల్: నాగల్ గిద్ద మండలం మోర్గి గ్రామంలో రైతు భరోసా సర్వే ప్రక్రియను పరిశీలిస్తున్న ఆర్డీవో అశోక్ చక్రవర్తి. రైతు భరోస పై ప్రభుత్వం చేపట్టిన సర్వేను శుక్రవారం నారాయణఖేడ్ ఆర్ డి ఓ అశోక్ చక్రవర్తి మండల పరిధిలోని మొర్గి గ్రామంలో సర్వే ప్రక్రియను సంబంధించిన మ్యాపునుపరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని.



# విద్యార్థులచే రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ'జాగ్రత్తలు పాటిస్తే

## ఆస్తి నష్టం, ప్రాణ నష్టం తగ్గుతాయి

సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ జనవరి 17: రోడ్డు ప్రయాణం ప్రతి మనిషికి తప్పనిసరి... ప్రయాణం విలువైనది కనుక రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్. శ్రీనివాస రావు అన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించే అందులో భాగంగా అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కల్పించేందుకు జనవరి 1 నుంచి 31 వరకు రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు జరుగుతున్నాయి. ఈ సందర్భం పరిష్కరించుకుని శుక్రవారం ఆయన సత్తుపల్లిలో విద్యార్థులచే రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించిన అనంతరం వారికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ .. రోడ్డు ప్రమాదాలు జరగడానికి కారణాలను , పరిష్కార మార్గాలను వివరించారు.డ్రైవింగ్ పట్ల అవగాహన లేకపోవడం, రోడ్లు , వాహనాలు కండిషన్ లో లేకపోవడం, మద్యం సేవించి వేగంగా వాహనాలు నడపడం తదితర కారణాలచే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని వివరించారు. రిఫ్లెక్టివ్ స్టిక్కర్లు లేకపోవడం వలన రాత్రి పూట రోడ్డుపై నిలిపి ఉన్న వాహనాలు ప్రమాదాలకు కారణం అవుతున్నాయని వివరించారు.




రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ.: రోడ్డు భద్రత విషయంలో బాధ్యతగల పౌరునిగా ట్రాఫిక్ పోలీసులకు, మోటర్ వెహికల్ అధికారులకు సహకరిస్తానని, స్వీట్ బెల్ట్, హెల్మెట్ ధరించి వాహనాలు నడుపుతానని,జిబ్రా క్రాసింగ్ వద్ద రోడ్డు దాటుతానని, మితిమీరిన వేగంతో, అవగాహన రాహిత్యంతో, అతివేగంగా, జాగ్రత్తగా వాహనం నడపననివిద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.18 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే తగిన లైసెన్స్ పొందిన తర్వాత వాహనాలు నడపాలని విద్యార్థులకు సూచించారు.రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అతివేగం అనర్థానికి దారితీస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ దినేష్ , రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.




# జిల్లా ఏఆర్ సిబ్బందికి

## మొబలైజేషన్ కార్యక్రమం ప్రారంభం

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక//కొత్తగూడెం జిల్లా :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం పోలీస్ శాఖలో విధులను నిర్వర్తించే ప్రతి ఒక్కరూ మానసికంగా,శారీరకంగా దృఢత్వాన్ని కలిగి ఉండాలి :డిఎస్పీ రెహమాన్ శుక్రవారం రోజు హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జిల్లా ఏఆర్ సిబ్బందికి మొబైలైజేషన్ పరేడ్ కార్యక్రమం ప్రారంభమయ్యింది.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ పాల్గొన్నారు. శుక్రవారం నుండి నుండి 15 రోజుల పాటు జరిగే ఈ మొబలైజేషన్ కార్యక్రమంలో పోలీసు శాఖలో కాలానుగుణంగా అనుసరిస్తున్న శిక్షణను ఏఆర్ సిబ్బందికి అందించనున్నారు.పోలీసు శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ మానసికంగా,శారీరకంగా దృఢత్వం కలిగి ఉన్నప్పుడే బాధ్యతాయతమైన విధులను క్రమశిక్షణతో నిర్వర్తించగలుగుతారని డిఎస్పీ రెహమాన్ ఈ సందర్భంగా అన్నారు.పోలీస్ శాఖలో క్రమశిక్షణ అనేది చాలా కీలకమని అందుకు అనుగుణంగా అందరూ భాద్యతగా పనిచేయాలని తెలిపారు.రిఫ్రెష్ కోర్స్ లాంటి మొబలైజేషన్ ఆర్మడ్ రిజర్వ్ సిబ్బందికి చాలా కీలకమని అన్నారు.శిక్షణా కాలంలో నేర్చుకున్న అంశాలను మర్చిపోకుండా ఉండటంతో పాటు శారీరకంగా దృడత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని తెలిపారు.పదిహేను రోజుల పాటు ఉత్సాహంగా పాల్గొని గతంలో శిక్షణలో పొందిన మెళుకువలను నివృత్తి చేసుకుంటూ ఇండోర్,ఔట్డోర్,ఫైరింగ్ ప్రాక్టీస్ లో ఉత్తమ ప్రతిభ చూపాలన్నారు.నిరంతరం విధులలో ఉండే పోలీసు అధికారులు,సిబ్బందికి వ్యక్తిగత,కుటుంబపరమైన,శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లపుడూ ముందుంటామని వివరించారు.ఈ శిక్షణాకాలంలో ఎటువంటి అంతరాయం లేకుండా విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,ఎంటిఓ సుధాకర్,హెూంగార్డ్స్ ఆర్ఐ నరసింహారావు,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు మరియు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.




# సంగారెడ్డిలో సిపిఎం రాష్ట్ర నాల్గవ మహాసభను జయప్రదం చేయాలని




మన ప్రజా ప్రతినిధి //కొండపాక మండల్:ఈనెల 25,28 తేదీలలో సంగారెడ్డిలో జరుగునున్న సిపిఎం పార్టీ నాల్గవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని,25 వ తేదీన భారీ బహిరంగ సభకు సిపిఎం పార్టీ సభ్యులు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, బీడీ కార్మికులు, కనీస వేతనాలకు నోచుకోని కాంట్రాక్టర్ ఉద్యోగులు ఈ బహిరంగ సభకు తరలిరావాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల నరసయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బాలనరసయ్య మాట్లాడుతూ...శుక్రవారం రోజున సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మహాసభల శుభ సూచికంగా సిపిఎం జెండాను దుద్దెడ, వెలికట్ట, అంకిరెడ్డిపల్లి, కొండపాక, రవీంద్ర నగర్, గ్రామాలలో జెండా ఆవిష్కరించడం జరిగిందన్నారు. అనంతరం వెలికట్ట చౌరస్తా వద్ద గోడ పత్రిక విడుదల చేయడం జరిగిందన్నారు, రాబోయే రోజుల్లో ప్రజా పోరాటాల ద్వారా సమాసాహాజ స్థాపనకై ఎర్రజెండా ముందుకు సాగుతుందని సంగారెడ్డి పట్టణంలో 25న జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు, ఎన్నికల్లో అనేక వాగ్దానాలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై రాబోయే రోజుల్లో పోరాటాలు ఉద్వత పరిచేందుకు భవిష్యత్తులో పోరాటాలను చేసుకునేందుకు ఈ మహాసభలను దోహదపడతాయని, నేడు రాష్ట్రంలో కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు మహిళలు విద్యార్థులు మధ్యతరగతి ప్రజలు పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు జగపతి నాగరాజు, మూడో జి కనక చారి, దాటోస్ రవీంద్ర చారి, కొమురయ్య, కొమురవెల్లి కనకయ్య, నర్రా ప్రతాపరెడ్డి, మిద్దె స్వామి, అమ్ముల కనకయ్య, నరసయ్య సాయి మల్లు తోపాటు తదితరులు పాల్గొన్నారు.




# స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పరాభవం తప్పదు

మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 17 జనవరి : మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ఇల్లంతకుంట మండలంలోని అనంతారం, దాచారం గ్రామాలలో మానకొండూర్ మాజీ శాసన సభ్యులు రసమయి బాలకిషన్ ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి శుక్రవారం రోజున పర్యటించారు. గ్రామాలలొ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరిణించిన కుటుంబాలను సీనియర్ నాయకులను, మాజీ ప్రజా ప్రతినిధులను పరమార్శించి గ్రామంలో గడప గడపకు కలియ తిరిగి అందరిని ఆప్యాయంగ పలకరించినారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ లో కాంగ్రెస్ పతనం ప్రారంభమైందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేక బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు.మానకొండూర్ నియోజకవర్గంలోని ఏ గ్రామానికి వెళ్లిన రైతులు రైతుబంధు రాలేదని చెప్తున్నారని అన్నారు.పూర్తి స్థాయిలో రుణమాఫీ జరగలేదని బాధపడుతున్నారని అన్నారు.వృద్దులకు పెంచుతానన్న పెన్షన్స్ పెంచలేదని అన్నారు. సంవత్సరం కాలంలో రెండు నెలలు పెన్షన్స్ ఇవ్వలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వ పాలన ప్రజలు సంతోషంగా లేరని అన్నారు. మళ్లీ బి ఆర్ ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ నాయకులు ఓట్లు అడిగే పరిస్థితి లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్లా జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మేన్ సిద్దం వేణు, మండల అధ్యక్షులు పల్లె నర్సింహరెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంబేద్కర్ దారిలో నడిచిన సిసలైన పోరాటం దండోరా

మన ప్రజా ప్రతినిధి అందోల్ నియోజకవర్గం రిపోర్టర్ రాజ్ కుమార్– డప్పోల్ల రమేష్, ప్రముఖ కవి రచయిత 'వెయ్యి గొంతులు – లక్ష డప్పులు' మహా కళా ప్రదర్శన రాష్ట్ర కోఆర్డినేటర్ మరియు ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి అల్లాదుర్గ్ కేంద్రంలో జూనియర్ కాలేజీ నుంచి ఎంపిడిఓ కార్యాలయం వరకు మాదిగల ధర్మ యుద్ధ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీ 'వెయ్యి గొంతులు – లక్ష డప్పులు' మహా కళా ప్రదర్శన రాష్ట్ర కోఆర్డినేటర్ మరియు ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి ప్రముఖ కవి – రచయిత 'డప్పోల్ల రమేష్' ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎస్సీ రిజర్వేషన్ల సాధనకు ఈ దేశంలో అంబేద్కర్ దారిలో నడిచిన సిసలైన పోరాటం 'దండోరా' అని కొనియాడారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకై మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7వ తారీఖున హైదరాబాదులో నిర్వహించే 'వెయ్యి గొంతులు – లక్ష డప్పులు' మహా కళా ప్రదర్శన జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ముప్పై సంవత్సరాల మాదిగ దండోరా పోరాట ఫలితంగా సుప్రీంకోర్టు మాదిగలకు న్యాయమైన తీర్పును ఇచ్చిందన్నారు. కావున వెంటనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు ప్రక్రియ వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం అన్ని సామాజిక ఉద్యమాలకు ప్రేరణగా నిలిచిందన్నారు. ముప్పై ఏళ్ల సుదీర్ఘకాలం పోరాటం చేసి సాధించిన వర్గీకరణ అమలు జాప్యం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. కమిటీల పేరు మీద అధ్యయనాల పేరు మీద కాలయాపన చేయడం సరికాదన్నారు. గతంలో జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్, జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్ ఇచ్చిన రిపోర్టులు అన్ని వర్గీకరణకు అనుకూలంగా వచ్చాయని గుర్తు చేశారు. కాబట్టి వెంటనే వర్గీకరణ అమలు చేయాలని కోరారు. ఈ మహా ర్యాలికి అల్లాదుర్గ మండలంలోని ప్రతి ఒక్క డప్పు కళాకారులు పాల్గొని ర్యాలిని విజయవంతం చేయడం జరిగింది. డప్పు కళాకారులతో పాటు మాదిగ మరియు మాదిగ ఉప కులం అయినటువంటి బేడ బుడగ జంగం ప్రజలు కూడా ఈ యొక్క ర్యాలీలో పాల్గొని ఎస్సీ వర్గీకరణ అనుకూలంగా త్వరగా అమలు చేయాలని అల్లాదుర్గంలో ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ ర్యాలిలో నక్క సూర్యకుమార్, బసన్న గారి బలరాం, బాలకృష్ణన్,పల్లెగడ్డ నర్షిములు, కాశపాక ఇమ్మయ్య, పోచయ్య, డప్పు దుర్గయ్య , డప్పు రాజు , బసన్నగారి రమేష్ , బాబు, దుర్గయ్య ,శంకర్, శివకుమార్ నరసింహులు మచ్చేందర్, నర్సింలు ,పెద్దాపురం ,బెడ బుడగ జంగం పాపయ్య, సిద్దు పాల్గొన్నారు.




# పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా కు ఉన్నత పదవులు లభించాలి

మనప్రజాప్రతినిధి//రేణిగుంట మండలం: –షిరిడి సాయిబాబా కు ప్రత్యేక పూజలురేణిగుంట రేణిగుంట తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా కీ ఉన్నత పదవులు చేకూరాలని షిరిడీలో ప్రత్యేక పూజలను నిర్వహించిన ఆచారి రమేష్ కుటుంబ సభ్యులు ఈ శుభ సందర్భంగా ఆచారి రమేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీతో గెలుపొంధి పట్టణ అధ్యక్షుడు మహబూబ్ భాషకు మరింత గొప్ప బాధ్యతలను అప్పగించాలని గత ఏడాది షిరిడిలో మొక్కుకున్నామని ఈ నేపథ్యంలో టిడిపి అఖండ మెజార్టీతో గెలుపొందడంతో సమయం చూసుకొని షిరిడి సాయిబాబాను దర్శించుకుని ముక్కులను చెల్లించుకున్నామన్నారు అలాగే రేణిగుంట పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా ఎన్నో ఏళ్ల నుండి పార్టీని నమ్ముకోని అహర్నిశలు పార్టికి కృషి చేస్తున్నారని వారికి కూడా మంచి పదవినీ పార్టీ అప్పగించాలని బాబాను కోరుకున్నామని ఆచారి రమేష్ తెలియజేశారు





# రాజకీయాలకతీతంగా లయన్స్ క్లబ్ విశిష్ట సేవలు

నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):రాజకీయాలకుతీతంగా పేద ప్రజల కోసం లయన్స్ క్లబ్ విశిష్ట సేవలు అందిస్తోందని లయ న్స్ క్లబ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కె.వి.ప్రసాద్ అన్నారు. శుక్రవారం నేరేడుచర్లలో లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల , సూర్యాపేట లయన్స్ క్లబ్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వంద సంవత్సరాలుగా ప్రపంచంలోని అన్ని దేశాలలో విశిష్ట సేవలు అందిస్తుందని అన్నారు. సేవా భావంతో తమ సమయాన్ని, ధనాన్ని వెచ్చించి పేదలకు సేవ చేస్తున్న లయన్స్ సభ్యులందరూ అభినందనీయులు అన్నారు. నేరేడుచర్ల లయన్స్ క్లబ్ చిన్న పట్టణంలో ఉన్న సేవలో మాత్రం ముందుందన్నారు. ప్రజలందరికీ కంటి చూపు అందించే లక్ష్యంతో లైన్స్ క్లబ్ ప్రపంచవ్యాప్తంగా సేవలు అందిస్తోందని అందులో భాగంగానే మిర్యాలగూడ, సూర్యాపేట పట్టణంలో సొంత భవనాలతో వేలాదిమందికి కంటి వైద్య సేవలు అందిస్తుందని, అర్హతలను బట్టి పూర్తి ఉచిత ఆపరేషన్లు చేస్తున్నారని పేదలందరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జీలకర్ర రామస్వామి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో రీజినల్ చైర్మన్, ఐ హాస్పిటల్ సూర్యాపేట వైస్ చైర్మన్ వుడి పూరి వెంకటేశ్వరరావు, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, ఐ హాస్పిటల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పల రాజేంద్రప్రసాద్ ,కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి యూసుఫ్, పూర్వాధ్యక్షులు కొనతం సీతారాంరెడ్డి, కొనతం శ్రీరామ్ రెడ్డి, సుంకర క్రాంతి కుమార్, కంది బండ శ్రీనివాస్, సభ్యులు రాచకొండ శ్రీనివాస్, వల్లం చెట్ల రమేష్ బాబు, సైదా నాయక్, విశ్వనాథం, వెంకటరెడ్డి, కోటేశ్వరరావు , కర్రీ సూర్యనారాయణ రెడ్డి, ఎడవల్లి సత్యనారాయణ రెడ్డి , ఉప్పల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కిసాన్ సంస్థలతో కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలి

నేరేడుచర్ల( మన ప్రజాప్రతినిధి దినపత్రిక ): తిరస్కరించడానికి అసెంబ్లీలో తీర్మానాన్నిఆమోదించాలని మరియు కిసాన్ సంస్థలతో కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్చలు జరపాలని బికేఎంయు అనుబంధ సంఘం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. శుక్రవారంనాడు ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజాభవన్ లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాస రెడ్డి తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ గత 52 రోజులుగా రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కావాలని పంజాబు హర్యానా సరిహద్దుల్లోని ఖనౌరి ప్రాంతంలో రైతు నేత జగ్జీత్ సింగ్ దల్లే వాల్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారని దీర్ఘకాలికంగా ఉన్న డిమాండ్లపై అన్ని డిమాండ్లపై కిసాన్ సంస్థలతో వెంటనే చర్చలు జలపాలని, వ్యవసాయ మార్కెటింగ్ పై జాతీయ విధాన చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, ఎస్కేయం అన్ని రాష్ట్రాలలో కిసాన్ మోర్చా మహా పంచాయతత్ నిర్వహిస్తుందని రైతు డిమాండ్లకు మద్దతుగా తెలంగాణ వ్యవసాయ కార్మిక మరియు ట్రేడ్ యూనియన్లు పాల్గొంటారని ఆయన తెలిపారు



# కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఐ.ఎన్.టి.యు.సి యూనియన్

సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ :కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ సమస్యల పరిష్కరమే దిశగా ఐఎన్టీయూసీ యూనియన్ ముందుంటుందని సత్తుపల్లి కిష్టారం ఓసి ఫిట్ సెక్రటరీ గాజే బాలాజీ అన్నారు. శుక్రవారం కిష్టారం ఓసి ఉద్యోగులకు ఐఎన్టీయూసీ నూతన సంవత్సర క్యాలెండర్ లు అందజేశారు. యూనియన్ పై నమ్మకంతో కొత్తగూడెం ఏరియా గెలిపించిన కార్మికులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎల్లప్పుడూ కార్మికుల సంక్షేమం , సమస్యల పరిష్కారం కోసమే ఐఎన్టియూసి ముందుంటు పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పమ్మి శ్రీనివాస్ , అఫ్రోజ్ , గుత్తుల నవీన్ , గుడిపల్లి శ్రీనివాస్ , కెడం కోటేశ్వర్ , దేగల రాజు , తదితరులు పాల్గొన్నారు



# జలమండలి ఎండి అశోక్ రెడ్డి తో సమావేశమైన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ కాప్రా చర్లపల్లి : ఖైరతాబాద్ లోని హెచ్ఎం.డబ్ల్యు. ఎస్. ఎస్. బి ఎండి అశోక్ రెడ్డి గారిని చర్లపల్లి డివిజన్ లోని డెక్కన్ కాలనీ, నేతాజీ నగర్, గణేష్ నగర్, లక్ష్మీ నగర్, వెంకట్ రెడ్డి నగర్, వి ఎన్ రెడ్డి నగర్, బి ఎన్ రెడ్డి, నాగార్జున నగర్, సోనియా గాంధీ నగర్, ఐజి కాలనీ, హనుమాన్ కాలనీ, చక్రీపురం, పలు కాలనీ లోని ఎమర్జెన్సీ యూజీడి లైన్స్ శాంక్షన్ కోరుతూ చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ వినతి పత్రాన్ని అందజేశారు.అలాగే అశోక్ రెడ్డి చొరవతో ప్రివెంటింగ్ డీసెల్టింగ్ వర్క్ వలన యు జి డి పైపులోని మట్టి పొడుకలను ముందుగానే తొలగించి ప్రజలకు ఇబ్బంది కలకుండా చేస్తున్నందుకు మరియు ప్రజా ప్రతినిధులకు భారం తగించినందుకు కార్పొరేటర్ హర్షం వ్యక్తం చేశారు



# మహా సభలను జయప్రదం చేయాలి

సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ :ఈనెల 19న మహబూబాబాద్ లో జరగనున్న తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (టీ యూ ఐ అనుబంధం) తెలంగాణ రాష్ట్ర రెండో మహాసభ జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పోస్ట్ ఆవిష్కరణ నిర్వహించడం జరిగిందని టి యు సి ఐ జిల్లా నాయకులు అమర్లపూడి శరత్ తెలిపారు. శుక్రవారం సత్తుపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన జనరల్ బాడీ లో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 129 మున్సిపాలిటీ సుమారు 60 వేల మంది కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ పనిచేస్తున్నారని పట్టణాలను శుభ్రంగా నుంచి ప్రజలను రోగాల బారిన పడకుండా కాపాడే వారే మున్సిపాలిటీ కార్మికులనీ, అలాంటి కార్మికులకు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని సమాన పనికి సమాన వేతనం అందించడం లేదని మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న కార్మికులు పొందుతున్న వేతనాలతో పెరిగిన ధరలతో బోటా బోటిక్ గా బతుకుల బండి లాగిస్తున్నారని కొన్ని మున్సిపాలిటీలలో బడ్జెట్ లేదని నేపంతో సకాలంలో వేతనాలు ఇవ్వటం లేదని ప్రావిడెంట్ ఫండ్ సక్రమంగా చెల్లించడం లేదని ప్రతినెల ఈఎస్ఐ కార్మికుల వేతనాలు నుండి కట్ అవుతుందని కానీ ఈఎస్ఐ హాస్పిటల్ సౌకర్యం కల్పించడం లేదని అందుబాటులో ఉన్న ప్రైవేట్ హాస్పటలను అనుసంధానం చేయడం లేదని అలాగే ప్రభుత్వ ఈఎస్ఐ హాస్పిటల్ లో సరైన మందులు డాక్టర్స్ అందుబాటులో లేక కార్మికుల వైద్యం కొరకు అప్పులు చేసి ప్రైవేట్ హాస్పిటల్లో ఆశ్రయిస్తున్నారని వారు అన్నారు. మున్సిపల్ లో పనిచేస్తున్న నాన్ మాస్టర్ రోల్ కార్మికులను చట్టబద్ధం రెగ్యులరైజ్ చేయాలని కానీ కొన్ని మెలకలతో రెగ్యులర్ చేయడం లేదని వారు అన్నారు. ఈ యొక్క మహాసభకు ప్రారంభ ఉపన్యాసకులుగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య గారు, మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు చిన్న చంద్రన్న, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి రామయ్య, వీ ప్రవీణ్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ రవి, పుల్లారావు, ఏసోబు, సత్యనారాయణ, ప్రతాపు మారేష్ తదితరులు పాల్గొన్నారు



# బ్యాంకు భద్రతా ఏర్పాట్లపై బ్యాంకు అధికారులతో సమీక్ష

అధికారులతో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సమన్వయ సమీక్ష నిర్వహించారు.కర్ణాటకలోని బీదర్ నగరం శివాజీ చౌక్ లోని బ్యాంక్ నుండి ఏటీఎం కేంద్రంలో పెట్టేందుకు నగదు పెట్టె తీసుకొని బ్యాంకు బయట వున్న ఏటీఎం వ్యాన్ వద్దకు తీసుకొస్తున్న సిబ్బందిపై కాల్పులు జరిపిన ఇద్దరు దుండగులు ఏటీఎం వ్యాన్ లో ఉన్నసొమ్మును చేజిక్కించుకుని ద్విచక్ర వాహనంపై అక్కడి నుంచి పారిపోయన ఘటన నేపథ్యంలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్లో నగదు రవాణా సమయంలో తీసుకుంటున్న భద్రత చర్యలపై సమీక్ష నిర్వహించారు. అన్ని బ్యాంకుల వద్ద రాత్రిపూట పోలీసు పెట్రోలింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని స్ధానిక పోలీసులకు ఆదేశించిమని తెలిపారు. ప్రధానంగా బ్యాంకుల్లో ఏదైనా భారీ లావాదేవీలు జరిగినప్పుడు సంబంధిత శాఖకు చెందిన బ్యాంక్ మేనేజర్ అభ్యర్థన మేరకు ఆ రోజు పోలీసు పెట్రోలింగ్ బ్యాంకుల వద్ద ఉండేలా చర్యలు తీసుకునేలా పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశామని అన్నారు. బ్యాంకుకు ఏదైనా ముప్పు లేదా పోలీసుల నుండి ఏదైనా సహాయం కావాలని, సంబంధిత బ్రాంచ్ మేనేజర్ అభ్యర్థించినప్పుడు ఎటువంటి ఆలస్యం లేకుండా స్థానిక పోలీసులు సహాయం అందిస్తారని అన్నారు. ముఖ్యంగా భద్రతా ప్రయోజనం కోసం బ్యాంక్ పేరుతో తుపాకీ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలని బ్యాంక్ మేనేజర్లు సూచించారు. బ్యాంకు సమీప ఇళ్లలో ఎవరు నివసిస్తున్నారో సెక్యూరిటీ చెక్ చేయాలని పోలీస్ అధికారులు ఆదేశించారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ లా%ప్రసాద్ రావు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమ పథకాలు

సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ కార్డుల సర్వే ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతుంది. శుక్రవారం మండల పరిధిలోని సిద్ధారం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు మట్టా చెన్నారావు ఆధ్వర్యంలో సర్వే ప్రక్రియను అర్హులైన వారికి ఇంటింటికి తిరిగి సర్వే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పాలన వలన నిరుపేదలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని, నిరుపేద అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, ఇచ్చిన హామీల్లో భాగంగా ప్రతిదీ నెరవేర్చుకుంటూ, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నిత్యం ప్రజలతో ఉంటూ, ప్రజలు అభివృద్దే లక్ష్యంగా, వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా, దగ్గరుండి అభివృద్ధికి బాటలు వేస్తున్నారని అన్నారు. లబ్ధిదారులు ఇలాంటి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని, అభివృద్ధి చెందాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ యాకూబ్,మరిడి రామారావు,గోల్లమూడి మధు,ప్రసాద్,గొల్లమూడి కృష్ణయ్య,ఆదినారాయణ తదితరులు పాల్గొన్నార



# ప్రమాదాలు ఉన్నచోట హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలి

మన ప్రజాప్రతినిధి//సిద్దిపేట:–ఎర్రబోలు రాజిరెడ్డి సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ సిద్దిపేట మున్సిపాలిటీ రెండో వార్డు నర్సాపూర్ బైపాస్ జాతీయ రహదారిపై నిత్యం వందల సంఖ్యలో ఈ రహదారిపై ప్రతీ గంటకు కనీసంగా వేయిల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రోడ్డు దాటాలంటే ప్రజలు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంది. రాత్రి సమయంలో జాతీయ రహదారిపై ప్రయాణికులు దాటలేని పరిస్థితి నెలకొంది. పలు ప్రమాదాలు జరిగాయి చాలామంది చనిపోవడం జరిగింది . టుబిహెచ్కె డబల్ బెడ్ రూమ్ కు వెళ్లాలన్న ,ఆఫీసుకు వెళ్లాలన్నా, అత్యవసర పనికి, విద్యార్థులు స్కూల్, కళాశాలకు వెళ్లాలన్నా ట్రాఫిక్ ఇబ్బందులను చవిచూస్తూ ముందుకు సాగాల్సి వస్తోంది. రహదారిపై ప్రమాదాలు జరగకుండా కొన్ని ఇండికేటర్స్ రేడియంతో కూడినటువంటి జాలీలు బోర్డులు ఏర్పాటు చేస్తే ప్రమాదాలు జరగకుండా ఉంటాయి.. దయచేసి ఇప్పటికైనా టోల్గేట్ మేనేజ్మెంట్ యాజమాన్యం మరియు రోడ్ సేఫ్టీ అధికారులు పర్యవేక్షించి ప్రజల సుముఖంగా రాకపోకలు సాగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాంప్రమాదాలకు అవకాశం ఉన్న చోట హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయాలని కోరారు.







# కొండా సురేఖ పర్యటన విజయవంతం చేయాలి

మనప్రజాప్రతినిధి//సిద్దిపేట:–జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ తెలంగాణ ప్రభుత్వం పట్టిష్ణాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా మోడల్ హౌస్ నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల. పవన్ కుమార్ తెలిపారు ఈ భూమి పూజ రాష్ట్రమంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి హెూండా సురేఖ చేతుల మీదుగా చేయనున్నట్లు తెలిపారు. శనివారం నిర్వహించే ఈ కార్యక్రమానికి సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ మరియు ముఖ్య నాయకులు హాజరవుతారని తెలిపారు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు యువజన కాంగ్రెస్ ఎన్ ఎస్ ఐ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

